మెయిన్
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 175
పేజీలు : 3

మంగళవారం 20 జనవరి, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్
ఏజెంట్లు కావలెను
కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.
అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.
GSTIN:36FDKPS1308P1ZX
టీ-మీడియా సామాజికం ... ప్రజల పక్షం...
epaper,www.tmedia.net.in YouTube facebook

# వాళ్ళ ఇళ్లల్లో 'గృహజ్యోతు'లు వెలిగేది ఎప్పుడో..?

### తమకు అవకాశం కోరుతున్న కొత్త కార్డుదారులు

**టీ మీడియా ,జనవరి 19 ,హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న గృహజ్యోతి పథకాన్ని అర్హులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటున్నారు. తెల్లరేషన్? కార్డు ఉన్న వారు నెలకు 200 యూనిట్ల విద్యుత్తు వినియోగించిన పక్షంలో వారికి జీరో కరెంట్ బిల్? వస్తుంది. 200 యూనిట్ల వినియోగం దాటిన పక్షంలో పూర్తి విద్యుత్? బిల్లును చెల్లించాల్సి ఉంటుంది. రాయితీ ఒక కుటుంబానికి ఒక కనెక్షన్? మీటరుకు వర్తిస్తుంది. సొంత ఇల్లయినా, రెంట్? ఇంట్లో ఉంటున్నప్పటికి ఈ రాయితీని వినియోగించుకోవచ్చు. అయితే కొన్ని జిల్లాల్లో దరఖాస్తు చేసుకున్న కొంతమందికి ఈ పథకం ఇప్పటికీ వర్తించకపోవడంతో లబోదిబోమంటున్నారు. తమకూ ఈ స్కీమ్?ను వర్తింపజేయాలని కోరుతున్నారు. ప్రభుత్వం 2023 డిసెంబరు 28వ తేదీ నుంచి 2024, జనవరి 6 వరకు చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో గృహ జ్యోతి దరఖాస్తులు స్వీకరించింది.




**వినియోగం ఇలా**

200 యూనిట్లకు ఒక యూనిట్? అదనంగా వాడినా బిల్లును చెల్లించాల్సి ఉంటుంది. ఈ భారం పడకుండా పేదలు, మధ్య తరగతి ప్రజలు పొదుపుగా కరెంట్?ను వినియోగిస్తున్నారు. తక్కువ విద్యుత్ వినియోగం అవుతుందనే ఉద్దేశంతో అనేక మంది ఎల్?ఈడీ ట్యూబ్?లైట్ల వినియోగం వైపుగా మొగ్గు చూపుతున్నారు. గృహోపకరణాలను చాలా జాగ్రత్తగా వాడుతున్నారు. గృహజ్యోతి అమల్లోకి వచ్చాక తక్కువ విద్యుత్తు బిల్లు వచ్చేందుకు 5 స్టార్? రేటింగ్? ఉన్న ఎలక్ట్రానిక్? వస్తువులను లబ్ధిదారులు కొనుగోలు చేస్తున్నారు.

**లబ్ధిదారులకు తప్పని నిరీక్షణ**

గృహజ్యోతి పథకం ప్రారంభమైనప్పుడు దరఖాస్తు చేసుకున్న వారిలో కొంతమందికి ఈ పథకం వర్తించలేదు. దీంతో గ్రామీణులు ఎంపీడీవో కార్యాలయంలో, పట్టణవాసులు పుర కార్యాలయాల్లో మరోమారు దరఖాస్తులను సమర్పించారు. ప్రభుత్వం ఇటీవల కొత్త రేషన్?కార్డులను మంజూరు చేసిన విషయం తెలిసిందే. గృహజ్యోతి వర్తింపునకు ప్రభుత్వం తమకు అవకాశం కల్పించాలని వారు కోరుతున్నారు. దీనిపై విద్యుత్?శాఖ ఎస్?ఈ శ్రీనివాస్?ను వివరణ కోరగా ఇప్పటి వరకు ఎటువంటి ఆదేశాలు రాలేదని, వచ్చిన వెంటనే కొత్తవారికి కూడా గృహజ్యోతి పథకం వర్తించేలా చూస్తామని స్పష్టం చేశారు. 10 ఏళ్లుగా రేషన్?కార్డులు మంజూరు కాకపోవడంతో గత, ప్రస్తుత ప్రభుత్వంలో పలు పథకాలకు చాలా మంది అర్హులు దూరమయ్యారు. కొన్ని నెల క్రితమే వారికి రేషన్?కార్డులను మంజూరు చేయడంతో లబ్ధిదారుల్లో ఆశలు చిగురించాయి.

**ఛేంజ్ ఓవర్‌తో మాయ చేస్తూ**

గృహజ్యోతి పథకం ద్వారా లబ్ధిదారుల బిల్లును ప్రభుత్వం సంబంధిత విద్యుత్తు సంస్థకు చెల్లిస్తోంది. అధికశాతం మంది లబ్ధిదారులు ముందస్తు ఆలోచనతో విద్యుత్తును వినియోగించుకుంటున్నారు. మరికొందరు విద్యుత్తును అధికంగా వినియోగించుకుని రాయితీని కోల్పోతున్నారు. ఒకే ఇంట్లో రెండు నుంచి నాలుగు విద్యుత్ మీటర్లు ఉన్న పక్షంలో గృహజ్యోతి కనెక్షన్? మీటరుకు, మరో మీటరుకు ఛేంజ్? ఓవర్?ను బిగించి పరిమితి మేరకు వినియోగించుకుంటున్నారు. గృహజ్యోతి మీటరుకు వాటర్? హీటర్, వాషింగ్? మిషన్, కూలర్లు, ఏసీల కనెక్షన్? ఇస్తూ 200 యూనిట్లలోపు వినియోగిస్తుండటం గమనార్హం. రూల్స్?నకు విరుద్ధంగా ఛేంజ్? ఓవర్?లు బిగించి విద్యుత్తు వినియోగిస్తుండటం గమనార్హం. ఈ విషయంపై విద్యుత్తు ఉద్యోగులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారనేటువంటి ఆరోపణలు ఉన్నాయి. ఈ ప్రక్రియను కట్టడి చేసిన పక్షంలో సంస్థకు గణనీయమైన ఆదాయం పెరిగే అవకాశం ఉంది.

**ప్రతి సోమవారం విద్యుత్ ప్రజావాణి**

రాష్ట్రంలో వినియోగదారుల సమస్యలు పరిష్కరించాలనే సదుద్దేశంతో ప్రతి సోమవారం విద్యుత్తు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఎన్పీడీసీఎల్? సీఎండీ ప్రత్యేక చొరవతో 2024 జూన్?లో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీనికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. పలువురు తమ సమస్యలపై విద్యుత్తుశాఖ అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారు.

**ఎలాంటి ఇబ్బందులున్నా రాత పూర్వకంగా**

విద్యుత్తు పరంగా ఎలాంటి సమస్య ఉన్నా కంప్లైంట్ చేయవచ్చు. మీటర్? పని చేయకపోయినా, రీడింగ్?లో తప్పు వచ్చినా, వ్యవసాయం చేసే రైతులకు సిబ్బంది పరంగా ఏమైనా సమస్యలు, ఇబ్బందులు ఉన్నా గృహజ్యోతి పథకం అమలు కాకపోయినా, ఇలా ఎలాంటి సమస్య అయినా అధికారులకు రాత పూర్వకంగా తెలియజేయవచ్చు.

# చేనేతలపై కేంద్రానిది రాజకీయ కక్షే

- **కేంద్ర మంత్రికి కేటీఆర్ లేఖ**

**టీ మీడియా , జనవరి 19 , సిరిసిల్ల :**

సిరిసిల్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్ మంజూరు విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్దేశపూర్వక జాప్యం , వివక్షాపూరిత వైఖరిపై బీఆరఎవతీతీచస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కె. తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేంద్ర టెక్స్?టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్?కు లేఖ రాశారు.సిరిసిల్లలో మెగా పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు డిమాండ్ నిన్న మొన్నటిది కాదని, గత పదేళ్లుగా తాము నిరంతరాయంగా పోరాడుతున్నామని గుర్తు చేశారు. గతంలో మంత్రిగా, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా, సిరిసిల్లా శాసన సభ్యుడిగా పూర్వపు టెక్స్ టైల్ శాఖా మంత్రులకు రాసిన అనేక లేఖలు, అనేక వ్యక్తిగత సమావేశాలు , అధికారిక విజ్ఞప్తులు ఇప్పటివరకు కేంద్రం నుండి ఎటువంటి సానుకూల నిర్ణయానికి నోచుకోకపోవడం అన్యాయమన్నారు.



**కేంద్రం వివక్ష..మంత్రులు ఉత్సవ విగ్రహాలు**

అరుణ్ జైట్లీ , స్మృతి ఇరానీ మొదలుకొని నేటి మంత్రి వరకు ప్రతి ఒక్కరినీ బతిమిలాడాం. రాష్ట్రం నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు, కేంద్ర కేంద్రం వివక్షకేవలం ఉత్సవ విగ్రహాల్లా మారారన్నారు. సీపీసీడీఎస్? నిబంధనల ప్రకారం సిరిసిల్లకు అన్ని అర్హతలు ఉన్నాయని కేంద్ర బృందాలే ధ్రువీకరించినా, ఫైళ్లను పక్కన పెట్టడం వెనుక ఉన్న మర్మమేమిటి? అని ప్రశ్నించారు.తెలంగాణ అంటే కేంద్రానికి ఎందుకంత కక్ష? అని ప్రశ్నించారు. ఇది కేవలం నిర్లక్ష్యం కాదు. తెలంగాణ అభివృద్ధిని, ముఖ్యంగా ఇక్కడి నేతన్నల పట్ల కేంద్రం చూపుతున్న వివక్ష అని కేటీఆర్? ధ్వజమెత్తారు.సిరిసిల్ల తెలంగాణ వస్త్ర పరిశ్రమకు గుండెకాయలాంటిదని పేర్కొన్నారు. సిరిసిల్ల లో 30 వేలకు పైగా పవర్ లూమ్స్ కలిగి ఉండి, వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. సిరిసిల్ల కంటే తక్కువ సామర్థ్యం, తక్కువ కార్మిక శక్తి ఉన్న ఇతర రాష్ట్రాలలోని ప్రాంతాలకు మెగా క్లస్టర్లను మంజూరు చేసిన కేంద్రం, అన్ని అర్హతలు ఉన్న సిరిసిల్లను పక్కన పెట్టడం ప్రాంతీయ వివక్షకు పరాకాష్ట అన్నారు.మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం మెగా క్లస్టర్ ఏర్పాటుకు అవసరమైన భూమి కేటాయింపు, నిరంతర విద్యుత్, నీరు, సింగిల్ విండో అనుమతులు , రాష్ట్ర స్థాయి ప్రోత్సాహకాలు.. ఇలా ప్రతి ఒక్క అర్హతను పూర్తి చేసిందని కేటీఆర్ వివరించారు. ఇవన్నీ సిద్ధంగా ఉన్నాయని పదేపదే చెబుతున్నా, ఎటువంటి సాంకేతిక లేదా ఆర్థిక కారణాలు చూపకుండా

మిగతా 3లో..

# చంద్రబాబు దావోస్ పర్యటన

- **సీఎంను కలిసిన సింగపూర్ దేశాధ్యక్షుడు**

**టీ మీడియా , జనవరి 19, జ్యూరిక్ :**

దావోస్? వేదికగా జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు జ్యూరిక్? చేరుకున్నారు. విమానాశ్రయంలో స్విట్జర్లాండ్స్?లోని భారత రాయబారి మృదుల్? కుమార్? సీఎం చంద్రబాబుకు స్వాగతం పలికారు. అలాగే సీఎం చంద్రబాబును సింగపూర్ దేశాధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నం, అసోం ముఖ్యమంత్రి హేమంత్ విశ్వశర్మ, ప్రపంచ బ్యాంకు గ్రూప్ ప్రెసిడెంట్ అజయ్ బంగా మర్యాద పూర్వకంగా కలిశారు. సీఎం వెంట కేంద్ర మంత్రిరామ్మో హన్నాయుడుఉన్నారు. ముఖ్యమంత్రికి జ్యూరిక్? విమానాశ్రయంలో తెలుగు ప్రజలు ఘన స్వాగతం పలికారు. యూరప్?లోని 20కి పైగా దేశాల నుంచి తెలుగు ప్రజలు, ఎన్?ఆర్?ఐలు, టీడీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఆంధ్రప్రదేశ్? రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టడమే లక్ష్యంగా సీఎం నాలుగు రోజుల పాటు దావోస్?లో పలు దిగ్గజ కంపెనీల సీఈఓలతో భేటీ కానున్న విషయం తెలిసిందే.



**గ్లోబల్? బ్రాండ్? అంబాసిడర్లలో సీఎం చంద్రబాబు**

మరోవైపు ఏపీ మంత్రి నారా లోకేశ్? స్విట్జర్లాండ్?లోని జ్యూరిక్? చేరుకున్నారు. విమానాశ్రయం వద్ద ఆయనకు ఎన్?ఆర్?ఐ తెలుగుదేశం పార్టీ నేతలు, ప్రవాసాంధ్రులు ఘనస్వాగతం పలికారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు లోకేశ్? అక్కడి నుంచి దావోస్?కు వెళ్లనున్నారు. ఏపీని నమ్మకమైన గ్లోబల్? గమ్యంగా నిలపడమే తమ ప్రభుత్వ లక్ష్యమని లోకేశ్? అన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్?'లో పోస్ట్? చేశారు. 90వ దశకంలోనే భారత్?కు తొలి గ్లోబల్? బ్రాండ్? అంబాసిడర్లలో సీఎం చంద్రబాబు ఒకరని పేర్కొన్నారు.

**ఇది కేవల ఏంఓయూలపై సంతకాల కోసం కాదు**

భవిష్యత్?కు సిద్ధమైన పరిశ్రమలతో లోతైన చర్చలు జరపడం, గ్లోబల్ నాయకులతో అర్థవంతమైన భాగస్వామ్యాలను నిర్మించడం, క్లీన్ ఎనర్జీ, అడ్వాన్స్ మాన్యుఫ్యాక్చరింగ్, డీప్ టెక్, ఇన్నోవేషన్ రంగాల్లో ఆంధ్రప్రదేశ్?ను నమ్మకమైన గ్లోబల్ గమ్యంగా నిలపడం వంటి లక్ష్యాలతో దావోస్ 2026కి ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేశ్? స్పష్టం చేశారు. దావోస్ అనేది కేవలం ఎంఓయూలపై సంతకాలు చేసే వేదిక మాత్రమే కాదని వ్యాపారం, సాంకేతికత, ప్రజా విధానాలు ఏ దిశగా సాగుతున్నాయో తెలుసుకునే ప్రపంచ స్థాయి ఆలోచనా వేదిక అని లోకేశ్? అన్నారు. ఇక్కడే దీర్ఘకాలిక సంబంధాలు ఏర్పడతాయని, స్థిరమైన ఆలోచనలు పరీక్షలు ఎదురవుతాయని వ్యాఖ్యానించారు. గ్లోబల్ ధోరణులు అర్థమవుతాయన్నాని మంత్రి తెలిపారు. ముఖ్యమైన నిర్ణయాలకు ముందే ఎన్నో ప్రశ్నలు తలెత్తుతాయని లోకేశ్? అన్నారు.

# ఎన్నికల నిర్వహణలో ప్రపంచ సదస్సు

## ఐఐసీడీఈఎం- 2026ను నిర్వహించనున్న ఈసీఐ

**టి మీడియా, జనవరి 19, ఢిల్లీ బ్యూరో:**

జనవరి 21-23 వరకు భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ఇండియా ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్?మెంట్ (ఐఐసీడీఈఎం)-2026 జరగనుంది. ఈ సదస్సులో 70కి పైగా దేశాల ప్రతినిధులు పాల్గొననున్నారు. దిల్లీలోని భారత్ మండపంలో మూడు రోజుల పాటు జరగనున్న ఐఐసీడీఈఎం కార్యక్రమం ద్వారా ప్రజాస్వామ్య పాలన, ఎన్నికల పద్ధతులపై జరిగే చర్చలో ప్రపంచ పటంలో భారత్ కేంద్ర బిందువుగా నిలవనుంది. ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదలైంది.పత్రికా ప్రకటన ప్రకారం, ప్రజాస్వామ్యం, ఎన్నికల నిర్వహణ రంగంలో భారత్ నిర్వహించే అతిపెద్ద ప్రపంచ సదస్సుగా ఐఐసీడీఈఎం- 2026 నిలవనుంది. ప్రపంచవ్యాప్తంగా 70కి పైగా దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న దాదాపు 100 మంది అంతర్జాతీయ ప్రతినిధులు, ఇంటర్నేషనల్ సంస్థల ప్రతినిధులు, భారత్?లోని విదేశీ రాయబార కార్యాలయాల ప్రతినిధులు, అలాగే ఎన్నికల రంగంలోని విద్యావేత్తలు, నిపుణులు ఈ సదస్సులో పాల్గొంటారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎన్నికల నిర్వహణ సంస్థలు (ఈఎంబీ) మధ్య ఆలోచనలు, ఉత్తమ పద్ధతులు, ఆవిష్కరణల మార్పిడిని సులభతరం చేయడం ఈ సదస్సు ప్రధాన లక్ష్యం.

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ మిగతా ఎన్నికల కమిషనర్లు సుఖ్?బీర్ సింగ్ సంధు, వివేక్ జోషీలతో కలిసి జనవరి 21న ప్రారంభ సమావేశంలో ప్రతినిధులను స్వాగతించి, కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో సాధారణ, ప్లీనరీ సమావేశాలు ఉంటాయి. వీటిలో ఎలక్షన్ మేనేజ్?మెంట్ బాడీలు (ఈఎంబీ) నాయకుల ప్లీనరీ, వర్కింగ్ గ్రూప్ సమావేశాలు, ప్రపంచ ఎన్నికల సవాళ్లు, ఆదర్శ అంతర్జాతీయ ఎన్నికల ప్రమాణాలు, ఎన్నికల ప్రక్రియలలో ఆవిష్కరణలు, ఉత్తమ పద్ధతులపై చర్చలు జరుగుతాయి. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన ఎన్నికల కమిషనర్లు నేతృత్వంలో చర్చలు జరగనున్నాయి. ఈ చర్చలలో నాలుగు ఐఐటీలు, ఆరు ఐఐఎంలు, 12 జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాలు (ఎన్?ఎల్?యూలు), ఐఐఎంసీతో సహా ప్రముఖ విద్యా సంస్థలు కూడా పాల్గొంటాయి.




**ఈఎంబీలతో 40కిపైగా ద్వైపాక్షిక సమావేశాలు**

ప్రపంచవ్యాప్తంగా ఎలక్షన్ మేనేజ్?మెంట్ బాడీలు ఎదుర్కొంటున్న వివిధ సవాళ్లపై చర్చలు, సహకారాన్ని పెంపొందించడానికి ఈసీఐ మరో కీలక కార్యక్రమం చేపట్టనుంది. భారత ఎన్నికల కమిషన్ ఈఎంబీలతో 40కి పైగా ద్వైపాక్షిక సమావేశాలను కూడా నిర్వహించనుంది. ఈ కార్యక్రమం సందర్భంగా ఈసీఐ అన్ని ఎన్నికల సంబంధిత సమాచారం, సేవల కోసం ఈసీఐ వన్-స్టాప్ డిజిటల్ ప్లాట్?ఫామ్ అయిన ఈసీఐనెట్?ను ప్రారంభించనుంది. భారతదేశ ఎన్నికల స్థాయి, కార్యక్రమాలపై ఒక ప్రదర్శనతో పాటు, 2024 లోక్?సభ ఎన్నికలపై రూపొందించిన ఇండియా డిసైడ్స్ అనే సిరీస్?ను కూడా ప్రదర్శించనున్నారు.

**ఈసీపై విపక్షాలు విమర్శలు**


ఓటర్ల జాబితా ప్రక్షాళనలో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం దేశంలో తొలుత బిహార్?లో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎసచవతీతీచఆర్) చేపట్టింది. అప్పట్లో ఈ ప్రక్రియ వివాదస్పదమైంది. ఆ తర్వాత బంగాల్?, తమిళనాడు, కేరళ, ఉత్తర్?ప్రదేశ్?, రాజస్థాన్?, మధ్యప్రదేశ్?, గుజరాత్?, గోవా, ఛత్తీస్?గఢ్?, అండమాన్? నికోబార్? దీవులు, లక్షద్వీప్?, పుదుచ్చేరి చేపడుతోంది. ఇప్పటికే ఇందులో పలు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎసచవతీతీచఆర్? ముసాయిదా జాబితాను విడుదల చేసింది.అయితే ఎసచవతీతీచఆర్?ను తొలి నుంచి దేశంలోని ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ సహా ఇతర విపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి. ఇది నిజమైన ఓటర్లను తొలగించే ప్రక్రియ అని ఆరోపిస్తున్నాయి. ఈసీ, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కుమ్మక్కయ్యాయని విమర్శిస్తున్నాయి. లోక్?సభలో విపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ అయితే ఏకంగా ఓట్ చోరీ అని ప్రచారాన్ని మొదలుపెట్టారు. ప్రెస్?మీట్?లలోనూ భారత ఎన్నికల సంఘం, బీజేపీ సర్కార్?పై మండిపడ్డారు.

# బీజేపీకి కొత్త బాస్

- **ఏకగ్రీవంగా నితిన్ నబిన్ ఎన్నిక**

**టీ మీడియా ,జనవరి 19 ,ఢిల్లీ బ్యూరో :**

బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు నితిన్ నబీన్ ఏకగ్రీవంగా ఎన్నికవనున్నారు. అధ్యక్షుడి పదవి కోసం నితిన్ నబీన్ తరఫున 37 నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ ప్రకటించారు. దిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో అధ్యక్షుడు జీ నడ్డా నితిన్ తరఫున నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, కిరణ్ రిజిజు, పలువురు బీజేపీ ఎంపీలు పాల్గొన్నారు. తర్వాత నితిన్ నబీన్?కు మద్దతుగా బీజేపీ ముఖ్యమంత్రులు, సీనియర్ నేతలు, అన్ని రాష్ట్రాల బీజేపీ అధ్యక్షులు లేఖలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ప్రధాని నరేంద్ర మోదీ సహా బీజేపీ పార్లమెంటరీ బోర్డు తరఫున కూడా నితిన్ నబీన్?కు మద్దతుగా నామినేషన్ అందించారు. మొత్తం 37 నామినేషన్లు చెల్లుబాటు అయినట్లు రిటర్నింగ్ అధికారి లక్ష్మణ్ ప్రకటించారు. ఉపసంహరణకు గడువు ఉన్నందున నితిన్ ఎన్నికను మంగళవారం అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. అనంతరం నితిన్ నబీన్ బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ప్రమాణం చేయనున్నారు.



**37 సెట్ల నామినేషన్లు అన్నీ ఆయనకే**

బీజేపీ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియలో భాగంగా సోమవారం (జనవరి 19) మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల మధ్య నామినేషన్ల స్వీకరణ జరిగింది. ఈ సమయంలో మొత్తం 37 సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు కాగా అన్నీ నితిన్ నబిన్?కు మద్దతు ఇచ్చారు.

**ఎన్నికల ప్రక్రియ సాగిందిలా**

బీజేపీ రాజ్యాంగం ప్రకారం జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోవాలంటే ముందుగా రాష్ట్రాల ఎన్నికలు పూర్తి కావాలి. దేశంలోని మొత్తం 36 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో కనీసం 50 శాతం చోట్ల రాష్ట్ర అధ్యక్షుల ఎన్నిక జరగాలి. ఇప్పటికే 30 రాష్ట్రాల్లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుల ఎన్నిక పూర్తయింది. ఇది అవసరమైన కోరం కంటే చాలా ఎక్కువ. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాతే జాతీయ అధ్యక్షుడి ఎన్నికకు నోటిఫికేషన్ ఇచ్చారు. సోమవారం నామినేషన్ల ప్రక్రియను విజయవంతంగా ముగించారు.

**నిబంధనలు ఏం చెబుతున్నాయి**

బీజేపీ రాజ్యాంగంలోని ఆర్టికల్ 19, 21 ప్రకారం ఈ ఎన్నిక జరిగింది. ఆర్టికల్ 19 ప్రకారం, పార్టీ అధ్యక్షుడి ఎన్నిక ఎలక్టోరల్ కాలేజీ ద్వారా జరుగుతుంది. ఇందులో జాతీయ కౌన్సిల్ సభ్యులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఓటర్లుగా ఉంటారు. ఆర్టికల్ 21 ప్రకారం అర్హులైన ఏ సభ్యుడైనా వరుసగా రెండు పర్యాయాలు (ఒక్కోటి 3 ఏళ్లు) అధ్యక్షుడిగా కొనసాగవచ్చు. అధ్యక్ష పదవికి పోటీ చేసే వ్యక్తి కనీసం 4 పర్యాయాలు క్రియాశీలక సభ్యుడిగా ఉండాలి. మొత్తంగా 15 ఏళ్ల పాటు పార్టీ సభ్యత్వం కలిగి ఉండాలి. ఎలక్టోరల్ కాలేజీలోని ఏవైనా 20 మంది సభ్యులు ఉమ్మడిగా ఒక పేరును ప్రతిపాదించవచ్చు. నితిన్ నబిన్ విషయంలో ఏకంగా 37 సెట్ల నామినేషన్లు రావడం విశేషం.

# 25న రథసప్తమి

- భక్తులను కటాక్షించనున్న మలయప్పస్వామి

**టీ మీడియా , జనవరి 19, తిరుమల :**

సూర్యజయంతి సందర్భంగా ఈనెల 25వ తేదీన తిరుమలలో రథసప్తమి వేడుకలు ఘనంగా జరగనున్నాయి. ఒకేరోజు ఏడు వాహనాలపై మలయప్పస్వామి దర్శనమిస్తుండటంతో ఈ వేడుకను ఒక్కరోజు బ్రహ్మోత్సవంగా కూడా పిలుస్తుంటారు. ఈ ఏడాది రథసప్తమి ఆదివారం రావడంతో భక్తులు భారీ సంఖ్యలో తిరుమలకు వస్తారనే అంచనాతో టీటీడీ విస్తృతమైన ఏర్పాట్లు చేస్తోంది. స్వామి వారు ఆలయ మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించనున్నారు.

**వాహన సేవల వివరాలు**

తెల్లవారుజామున 5.30 నుంచి 8 గంటలు: సూర్యప్రభ వాహనం,ఉదయం 9 నుంచి 10 గంటలు: చిన్నశేష వాహనం,11 నుంచి మధ్యాహ్నం 12 గంటలు: గరుడ వాహనం,మధ్యాహ్నం 1 నుంచి 2 గంటలు: హనుమంత వాహనం,2 నుంచి 3 గంటలు: చక్రస్నానం,సాయంత్రం 4 నుంచి 5 గంటలు: కల్పవృక్ష వాహనం 6 నుంచి రాత్రి 7 గంటలు: సర్వభూపాల వాహనం,8 నుంచి 9 గంటలు: చంద్రప్రభ వాహనం.

**ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలు రద్దు**

రథసప్తమిని పురస్కరించుకుని కల్యాణోత్సవం, ఊంజల్? సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలను రద్దు చేశారు. సుప్రభాతం, తోమాల, అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహిస్తారు. ఎన్?ఆర్?ఐలు, చంటిబిడ్డల తల్లిదండ్రులు, సీనియర్? సిటిజన్లు, దివ్యాంగులకు ప్రివిలేజ్? దర్శనాలు రద్దు చేశారు. తిరుపతిలో ఈ నెల 24 నుంచి 26 వరకు స్లాటెడ్? సర్వ దర్శనం టోకెన్లు జారీ చేయరు. ప్రొటోకాల్? ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్? దర్శనాలు రద్దు, బ్రేక్? దర్శనాలకు సంబంధించి జనవరి 24న సిఫార్సు లేఖలు స్వీకరించరు.



**రథ సప్తమి ప్రత్యేకత**

సూర్యరథానికి కూర్చిన ఏడు గుర్రాలు ఏడు వారాలకు, పన్నెండు చక్రాలు పన్నెండు రాశులకు సంకేతాలు. సూర్యుడి పేరుతో ప్రారంభమయ్యేది భానువారం. శనివారంతో వారాంతమవుతుంది. మేషం నుంచి మీనం దాకా పన్నెండు రాశుల్ని పూర్తి చేయడానికి, సూర్యరథానికి ఒక ఏడాది పడుతుందంటారు. ఒకే సూర్యుడు పన్నెండు రూపాలు, పన్నెండు పేర్లతో ప్రకాశించడాన్ని ఆ విరాట్? పురుషుడి నేత్రావధాన ప్రభావంగా పరిగణిస్తారు. వేదవాక్యాన్ని అనుసరించి- ఉత్తరాయణం పుణ్యకాలంలా, ఆ సూర్యకాంతిలో జీవితం సాగడం మహాభాగ్యంగా వర్ణిస్తారు. ఉత్తరాయణ పుణ్యకాలం కోసమే భీష్మాచార్యులు అంపశయ్యపై ఎదురుచూశారు.

**రథ సప్తమి నుంచి వాతావరణంలో మార్పు**

రథ సప్తమి నుంచి వాతావరణంలో మార్పు కనిపిస్తుంది. ఉష్ణోగ్రత క్రమంగా పెరుగుతుంది. ఉగాది నాటికి ప్రకృతి కాంతి సొగసులు సంతరించుకుంటుంది. పంటల పండుగ సంక్రాంతి తరవాత అవతరించే రథం పండుగ ఇది. రథ సప్తమినాడు ముంగిట్లో రథం ముగ్గులు సుందరంగా కనిపిస్తాయి. ఆ ముగ్గుల నడుమ పిడకలు వేసి, సూర్యభగవానుడికి ప్రియమైన పాయసం వండుతారు. పిడకలపైన పాలు పొంగించడాన్ని "సిరుల పొంగు"కు సంకేతంగా భావిస్తారు. అప్పటికే రైతులు ధాన్య రాశులను ఇళ్లకు చేర్చి ఉంటారు. ఉదయాన్నే ఇంటిల్లిపాదీ స్నానాలు ముగిస్తారు. గాయత్రీ జపం, ఆదిత్య హృదయం, సూర్యాష్టకం, సూర్య సహస్రం వంటి స్తోత్ర పాఠాలు వల్లిస్తూ పూజలు చేస్తుంటారు.

**జీవరాశికి ఉత్తేజాన్ని ప్రసాదించేది సూర్యుడు**

జీవరాశికి ప్రాణశక్తిని, ఉత్తేజాన్ని ప్రసాదించేది సూర్యుడు. సూర్యుడు జ్ఞానమండలం అని సూర్యమండలాష్టకమ్? చెబుతుంది. 'జయాయ జయ భద్రాయ' అంటుంది ఆదిత్య హృదయం. శరీరయాత్రలో జీవుడు చేసే కర్మలన్నింటికీ సాక్షీభూతుడు సూర్యుడు. బాహ్యప్రపంచాన్ని వెలిగించడంతో పాటు, అంతరంగంలో ఆవరించిన అజ్ఞాన అంధకారాన్ని తొలగించే జ్ఞానదీపం రవి బింబం. ప్రత్యక్ష దైవంగా సూర్యుణ్ని ఆరాధిస్తే పరబ్రహ్మ సాక్షాత్కారం కలుగుతుందని సాధకుల ప్రగాఢ నమ్మకం. అందుకే సూర్యుడు సూర్యనారాయణ స్వామిగా రథ సప్తమినాడు పూజలందుకుంటున్నాడు. సూర్యుడి దేవాలయాల్లో కోణార్క్?, విరించి నారాయణ క్షేత్రాలు (ఒడిశా) మొధేరా (గుజరాత్?) ప్రఖ్యాతమైనవి. విదేశాల్లోనూ సూర్యారాధన సాగుతోంది. అందుకు చట్టైనా, జపాన్?, ఈజిప్టులు ఉదాహరణలుగా నిలుస్తున్నాయి.




# మత్తులో వాహనాలు నడపడం ప్రమాదం

- ఎస్సై నాగరాజు

**టీ మీడియా, చిన్నంబావి, జనవరి 19:**

చిన్నంబావి మండల కేంద్రంలోని మండల ఎస్సై ఏ నాగరాజు, పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించాలని రోడ్డు ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా తెలంగాణ పోలీస్ శాఖ చేపట్టిన అరైవ్?- అలైవ్ క్యాంపెయిన్ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత అవగాహన,కార్యక్రమాలలో అంబేద్కర్ చౌరస్తా వద్ద అవగాహన కార్యక్రమం ఎస్సై నాగరాజు, వాహనదారులను ఉద్దేశించి మాట్లాడారు. వాహనదారులు ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనలు, కారు డ్రైవర్లకు, మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రమాదకరమని, ప్రతి ఒక్కరూ లైసెన్సు కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరీ వాహనాలకు సంబంధించిన కాగితాలు, పెట్టుకోవాలని, ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీటు బెల్టు, వినియోగించాలని, మొబైల్ ఫోన్, మాట్లాడుతూ వాహనాలు, నడపకూడదు అని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదు అని, అలాగే డిఫెన్స్ డ్రైవింగ్ ద్వారా ప్రమాదాలు ఎలా నివారించవచ్చు, ఇతర వాహనాలను గౌరవిస్తూ సురక్షితంగా ప్రయాణించాల్సిన అవసరం గురించి ప్రజలకు తెలియజేసారు.

మద్యం, మత్తులో ర్యాష్ డ్రైవింగ్, క్రాసింగ్, సిగ్నల్ జంపింగ్, వాహనాలు నడిపిన వారికి ప్రభుత్వా నిబంధనల ప్రకారం కేసులతోపాటు జరిమానాలు తప్పవని హెచ్చరించారు. వాహనాలు నడిపేటప్పుడు మద్యం మత్తు వల్ల ఎదుటివారి కూడా ప్రాణాపాయ స్థితి ఏర్పడుతుందని సూచించారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు, పోలీసు సూచనలను పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల ఎస్ ఐ ఏ. నాగరాజు, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# అమెరికాలో డ్రగ్స్, వ్యభిచారం

- భారతీయ సంతతి జంట అరెస్టు

**టీ మీడియా , జనవరి 19 , వ?ర్జీనియా:**

అమెరికాలోని నార్త?ర్న్ వ?ర్జీనియాలో డ్ర?గ్స్ అమ్ముతూ, వ్య?భిచార ముఠా నిర్వ?హిస్తున్న భార?తీయ సంత?తి జంట?ను అరెస్టు చేశారు. త?మ స్వంత హోట?ల్?లో ఈ కార్య?క?లాపాల?కు పాల్ప?డిన?ట్లు కోర్టు డాక్యుమెంట్ల?లో పేర్కొన్నారు. ఈ కేసులో కోశా శ?ర్మ?, ఆమె భ?ర్త త?రుణ్ శ?ర్మ?పై అభియోగాలు న?మోదు చేశారు. డ?మ్?ఫ్రైస్?లోని రెడ్ కార్పెట్ ఇన్?లో డ్ర?గ్స్ అమ్మిన?ట్లు, వ్య?భిచారం నిర్వ?హించిన?ట్లు ఆరోప?ణ?లు ఉన్నాయి. కోశా ఎలచవతీతీచల్?సీ ద్వారా ఆ మోట?ల్?ను నిర్వ?హించిన?ట్లు తెలుస్తోంది. తమ ప్ర?మేయంతోనే దందా నిర్వ?హించార?ని, దాని ద్వారా ఆర్థిక లాభాలు పొందార?ని ఆరోప?ణ?లు ఉన్నాయి.
2023 మే నుంచి రెడ్ కార్పెట్ ఇన్?ను శ?ర్మ దంప?తులు లీజ్?కు తీసుకుని న?డిపిన?ట్లు తెలుస్తోంది. డ్ర?గ్ సేల్స్?, వ్య?భిచార ముఠా ద్వారా వ?చ్చిన లాభాల్లో వాటా తీసుకున్న?ట్లు ఆరోప?ణ?లు ఉన్నాయి. కేవ?లం లాడ్జింగ్ సౌక?ర్యం మాత్ర?మే క?ల్పించే మోట?ల్ ద్వారా దందా సాగిన?ట్లు తెలుస్తోంది. ఫెంట?నిల్ లాంటి మాద?క?ద్ర?వ్యాలు అమ్మిన?ట్లు ఆరోప?ణ?లు ఉన్నాయి. ఎఫ్?బీఐతో పాటు ప్రిన్స్ విలియ?మ్ కౌంటీ పోలీసు శాఖ?, వ?ర్జీనియా పోలీసు శాఖ ఈ కేసులో సంయుక్తంగా ద?ర్యాప్తు చేప?ట్టింది.




# మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం

**టీ మీడియా, జనవరి 19, దేవరకద్ర :**



మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ మండలం అన్నాసాగర్ గ్రామంలో దేవరకద్ర నియోజకవర్గం నూతనంగా ఏర్పడిన దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలోని బీఆరచవతీతీచస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించినదేవరకద్రమాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి.మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతోనే కొత్తకోట, భూత్పురు మున్సిపాలిటీ లుగా ఏర్పడి అభివృద్ధి జరిగింది. దేవరకద్ర మున్సిపాలిటి కూడా బీఆరచవతీతీచస్ ప్రభుత్వంలొనే ప్రతిపాదించాం.మున్సిపల్ ఎన్నికల్లో బీఆరచవతీతీచస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని, పార్టీ అభ్యర్థులను అందరం కలిసి నిర్ణయాలు తీసుకోవాలని,పార్టీ గుర్తు మీద జరిగే ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, మూడు మున్సిపాలిటీల్లో బీఆరచవతీతీచస్ విజయం సాధించాలని, రెండేళ్లలో కాంగ్రెస్ మున్సిపాలిటీలకు చేసిందేమీ లేదనిమున్సిపాలిటీల్లో బీఆరచవతీతీచస్ చేసిన అభివృద్ధి గురించి,కాంగ్రెస్ ఎగ్గొట్టిన హామీల విషయం ప్రజల్లో చర్చ పెట్టాలని, హామీ ఇచ్చి చెయ్యని పనులు ప్రజల ముందు పెట్టాలని, అబద్ధపు హామీలు ప్రజలకు తెలియజేసే విధంగా తెలియజేపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల టిఆరచవతీతీచస్ నాయకులు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో యువకుడి ప్రతిభ

**టీ మీడియా జనవరి 19 పెబ్బేరు:**




భారత దేశ రక్షణకు అత్యంత కీలక మూల స్థంభాలైన త్రివిధ దళాల్లో ఒకటైన ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లో పని చేస్తున్న పెబ్బేరు మున్సిపాలిటీలోని కిష్టారెడ్డి పేటకు చెందిన ఆర్ సూర్య ప్రకాష్ ం/శీ నాగరాములు తన విధులు చురుకుధనంతో నిర్వహిస్తుండగా పై అధికారులు తన ప్రతిభను గుర్తించి స్పెషల్ ఫోర్స్ గరుడ్ కమాండో ట్రైనింగ్ కు తెలంగాణ నుంచి తనను ఎంపిక చేయగా తాను ఆగ్రా అడవుల్లో సంవత్సర కాలంగా అత్యంత కఠోరమైన శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా ఎయిర్ ఫోర్స్ చీఫ్ ఆధ్వర్యంలో డిల్లీలో నిర్వహించిన పాసింగ్ అవుట్ పరేడ్ కు తమ తల్లిదండ్రులను ఆహ్వానించడంతో అక్కడికి చేరుకున్న కుటుంబ సభ్యులతో తన అనుభవాలను ఆనందంతో వ్యక్తం చేయడం జరిగింది ఇటువంటి ఆనంద దాయకం తమ తల్లిదండ్రులకే కాదు తాను దేశ సేవ చేయడంలో కీలక బాధ్యతలు చేపట్టినందుకు పెబ్బేరు మున్సిపాలిటీకి గర్వకారణమే కాక నేటి తరం తల్లిదండ్రులు వారి బిడ్డలు స్పూర్తిదాయకంగా ఉండాలని యువకులు తమ భవిష్యత్తును సరైన దారిని ఎంచుకోని తల్లిదండ్రులకు దేశానికి తలమానికంగా ఉండాలని సూర్య ప్రకాష్ ఆకాంక్షించారు.

# మానవత్వాన్ని చాటుకున్న మంత్రి వాకిటి శ్రీహరి

**తిమిడియా జనవరి 19 ఆత్మకూరు:**




ఉదయం బెంగుళూరు జాతీయ రహదారి పై భూత్పూర్ వద్ద హైదరాబాద్ నుండి కర్నూల్ వెళ్తున్న కారు ప్రమాదానికి గురైంది. వనపర్తి పర్యటన కు వెళ్తున్న మంత్రి శ్రీహరి కాన్వాయ్ కి అతి సమీపంలో కారుప్రమాదానికి గురి కాగా వెంబడే మంత్రి తన సెక్యూరిటీ సిబ్బంది తో కారు నడుపుతున్న వృద్ధుడిని స్వయంగా బయటకు తీశారు. అదృష్టవషాత్తు ఈ ప్రమాదంలో ఎవరికీ ఏమీ కాలేదు. కారు లో ప్రయాణిస్తున్న వారికి మంత్రి ధైర్యం చెప్పారు. వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసు లకు వేరే వాహనంలో వారిని కర్నూల్ కు పంపవలసిందిగా వారికి సూచించారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచే మంత్రి వాకిటి శ్రీహరిని పలువురు ప్రశంసించారు.

# లబ్ధిదారునికి షాదీ ముబారక్ చెక్కు

**టీ మీడియా, జనవరి 19, పెబ్బేరు:**



సోమవారంపెబ్బేరు మున్సిపాలిటీకి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులుయం డి షబ్బీర్ కూతురు షాదీ ముబారక్ చెక్కును వారికి పెబ్బేరు మండల కేంద్రంలోని మండల రెవెన్యూ కార్యాలయం తాహాసిల్దార్ మురళి గౌడ్ అందచేశారు ఈ కార్యక్రమం లో జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు గంధం రంజిత్ కుమార్ కార్యాలయ సిబ్బంది వంశీ తదితరులు పాల్గొన్నారు.

# భద్రతపై అవగాహన కల్పించిన సీఐ

**టీ మీడియా, జనవరి 19 ,ఆత్మకూరు :**



ఆత్మకూరు మండలంలోని అమర చింత మూలమల్ల ఎక్స్ రోడ్డు వద్ద రోడ్డుపై వెళ్లే ప్రయాణికులకు వాహనదారులకు అవగాహన కల్పించారు. పెద్దలు పిల్లలు కచ్చితంగా హెల్మెట్ ధరించి ప్రయాణాలు చేయాలని, హెల్మెట్ ఉంటే ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలు కాపాడుకోవచ్చని, వాహనం స్పీడ్ లో ఉన్నప్పుడు ఇంకొన్ని విధంగా ఏదైనా జంతువులతో రోడ్డుపై అడ్డం వచ్చినప్పుడు సడన్ బ్రేక్ వేయడం వలన బైక్ స్కిడ్ అయినప్పుడు హెల్మెట్ ఉండడంతో ప్రమాదం తక్కువగా జరిగి చిన్నచిన్న గాయాలతో బయటపడవచ్చు అని, మందు తాగి వాహనాలు నడపరాదని ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాలని, మైనర్ పిల్లలకు బైక్స్ ఇవ్వరాదని ఆత్మకూరు పట్టణ సీఐ శివకుమార్ ఎస్సై జయన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం కప్ గెలిస్తే డబుల్ ప్రోత్సాహం

- అధికారుల దృష్టిలో పడితే చాలు

**టీ మీడియా , జనవరి 19, హైదరాబాద్ బ్యూరో :**

సీఎం కప్? - 2025 రెండో ఎడిషన్?లో విజేతలకు ట్రోఫీతో పాటు నగదు బహుమతులు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రస్థాయిలో వ్యక్తిగత విభాగంలో బంగారు (రూ.20 వేల నగదు), వెండి (రూ.15 వేలు), కాంస్య (రూ.10 వేలు) పతకాలను అందించనుంది. బృంద ఆటలకు బంగారు (రూ.లక్ష), వెండి (రూ.75 వేలు), కాంస్య (రూ.50 వేలు) పతకాలను ఇవ్వనుంది. వీటితో పాటు గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయుల్లో గెలిచిన క్రీడాకారులకు ధ్రువపత్రాలను ఇస్తారు. ఈ నెల 8వ తేదీ నుంచి పోటీల ప్రక్రియ ప్రారంభమయ్యింది. కాగా ప్రస్తుతం గ్రామస్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నారు. వీటి నిర్వహణకు రెండు రోజుల్లో ప్రతి గ్రామానికి రూ.5 వేల చొప్పున సమకూర్చడానికి తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (సాట్స్) ఏర్పాట్లు చేస్తోంది.

**రూ.20 కోట్లు కేటాయింపు**

సీఎం కప్? నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది రూ.20 కోట్లను కేటాయించనున్నట్లు సమాచారం. ప్రతి జిల్లాకు రూ. 12 లక్షల వరకు అందించాలని భావిస్తోంది. ప్రస్తుతం జిల్లాలకు నిధులు రాకపోవడంతో అందుబాటులో ఉన్న నిధులతో పోటీలను చేపడుతున్నారు. గతేడాది గ్రామ, మండల, జిల్లా స్థాయుల్లో పోటీలు నిర్వహించగా ఈ సారి అదనంగా నియోజకవర్గ స్థాయిలోనూ చేపట్టారు. ఇందుకోసం ప్రత్యేక మైదానాలు, క్రీడా సామగ్రి, బ్యానర్లు, మైకులు, మంచి నీటి సౌకర్యం, వైద్య సౌకర్యాలు కల్పించాలని ఆదేశాలు ఇచ్చారు. వివిధ విభాగాల్లో మహిళా బృందాలు పాల్గొంటే వారి కోసం మహిళా క్రీడాధికారులు, కోచ్?లను నియమించాలని ఉత్తర్వులు జారీ చేశారు.




**ప్రత్యేక సాఫ్ట్‌వేర్ అభివృద్ధి**

ఆయా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు ఐటీ శాఖ ప్రత్యేక సాఫ్ట్?వేర్?ను రూపొందించింది. సాట్స్?కు చెందిన ఎస్?ఏటీజీ? పోర్టల్?లో సీఎం కప్? పేరుతో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు. పోర్ట్?లోకి వెళ్లి క్రీడాకారులు తమ వివరాలను నమోదు చేస్తే ఏఐ సాంకేతికతతో పూర్తిస్థాయి సమాచారం ఇస్తుంది. క్రీడాకారుల సౌకర్యార్థం ఏఐ కాల్? సెంటర్?లు, వాట్సప్?బాల్?, ఏఐ చాట్?బాట్? వంటి సేవలనూ సాట్స్? అందుబాటులోకి తీసుకొస్తోంది. వీటి ద్వారా క్రీడాకారుల వివరాలు, వారు ఏ స్థాయిలో ఆడుతన్నారు, గెలుపోటములు వంటి అన్ని వివరాలను తెలుసుకోవచ్చు.

**ప్రతిభ కలిగిన వారిని వెలికితీయటమే**


కింద స్థాయి నుంచి క్రీడలను ప్రోత్సహించడం, గ్రామీణ ప్రాంతాలలోని ప్రతిభ కలిగిన వారిని వెలికితీయటమే సీఎం కప్? ప్రధాన లక్ష్యం. దీనితో పాటు 2036 ఒలింపిక్స్?లో భారత్?కు పతకాలు సాధించాలనే లక్ష్యంలో ప్రపంచ స్థాయి ఛాంపియన్?లను వెలికితీసి వారిని ఉన్నతులుగా తీర్చిదిద్ది తెలంగాణ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేయాలనేదే దీని ప్రధాన ఉద్దేశ్యం. సీఎం కప్? పోటీలలో గ్రామీణ స్థాయి నుంచి యువ ప్రతిభను వెలికితీసే క్రమంలో జాతీయ నిబంధనలకు అనుగుణంగా ఉండేందుకు సంబంధిత రాష్ట్ర క్రీడా సంఘాలతో సంప్రదించి జాతీయ క్రీడా సమాఖ్య మార్గదర్శకాల ప్రకారం ఎంపిక చేస్తారు.

**సీఎం కప్ 2025 రెండో ఎడిషన్? లో ముఖ్యతేదీలు**

టార్చ్ ర్యాలీ : జనవరి 8 నుంచి 17 వరకు పది రోజులు నిర్వహించారు.
గ్రామపంచాయతీ స్థాయి : జనవరి 17 నుంచి 22 వరకు 6 రోజులు జరగుతాయి.
మండల్? / జోనల్ / మున్సిపల్ /? కార్పొరేషన్? స్థాయి : జనవరి 28 నుంచి 31 వరకు నాలుగు రోజులు నిర్వహిస్తారు.అసెంబ్లీ నియోజక వర్గ స్థాయి : ఫిబ్రవరి 03 నుంచి 05 వరకు మూడు రోజులు జరుగుతుంది.జిల్లా స్థాయి : ఫిబ్రవరి 9 నుంచి 12 వరకు నాలుగు రోజులు జరగుతాయి.రాష్ట్ర స్థాయి : ఫిబ్రవరి 20 నుంచి 23 వరకు నాలుగు రోజులు నిర్వహిస్తారు.

# ప్రారంభమైన జమ్ములమ్మ తల్లి ఉత్సవాలు

**టీ మీడియా ,జనవరి 19, ఆత్మకూరు:**



వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీలోని జమ్ములమ్మ తల్లి ఉత్సవాలు సాంప్రదాయకంగా ప్రతి సంవత్సరం మాఘ మాసంలో జరుగుతయని మంగలి నరసింహులు తెలిపారు. సోమవారం అమరచింత పట్టణంలో శ్రీ మార్కండేయ దేవాలయం నుంచి అమ్మవారి ఆభరణాలు గ్రామ మెయిన్ రోడ్డుపై నుంచి ఊరేగిస్తూ గ్రామ ప్రజలు భజనలతో నిర్వహిస్తూ అమ్మవారి సన్నిధానానికి చేరుకొని సాయంత్రం అమ్మవారికి అభిషేకం, అలంకరణ జరుగుతాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. మంగళవారం నుంచి ఒక నెల రోజుల పాటు జమ్ములమ్మ సంబరాలు వైభవంగా నిర్వహించబడతాయని అని మంగలి నరసింహులు తెలియపరిచారు. జములమ్మ అమ్మవారిని వివిధ గ్రామాల నుంచి కూడా అమ్మవారిని భక్తులు దర్శించుకుంటారని వారు తెలిపారు.

# ఎన్నికల సన్నాహాక సమావేశం

**టీ మీడియా, జనవరి 19, దేవరకద్ర:**



మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం దేవరకద్ర పట్టణ కేంద్రంలో వచ్చే నెలలో జరగనున్న దేవరకద్ర మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా జరిగిన దేవరకద్ర మండల ముఖ్య నాయకులు సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న దేవరకద్ర నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి.ఈ సమావేశంలో దేవరకద్ర మున్సిపాలిటీకి చెందిన 12 వార్డులలో పోటీ చేయడానికి ఆశావహులందరూ పాల్గొన్నారు. కొండ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ గత స్థానిక సంస్థల ఎన్నికలలో కొండా విజయలక్ష్మి ని సర్పంచ్ గా గెలిచి దేవరకద్ర పట్టణానికి చేసిన అభివృద్ధిని, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లి వారిని లబ్ధిదారుగా చేయాలని కార్యకర్తలకు సూచించారు. ప్రధానమంత్రి గా నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల అధ్యక్షుడు కృష్ణంరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణరెడ్డి, ఓబిసి కార్యవర్గ సభ్యులు దేవన్నసాగర్, బిజెపి శేఖర్,దేవరకద్ర మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జ్ కొండా వెంకటేశ్వర రెడ్డి, కొండ నాగిరెడ్డి, రాసాల రాజు,స్టేషన్ సత్యనారాయణ, బాలరాజ్,ప్రభు,దొడ్ల శ్రీనివాస్ రెడ్డి, హోటల్ ఆంజనేయులు, రాంబాతు, తిమ్మన్న, అంజి, వెంకటేష్, నటలీ కృష్ణయ్య, పులి వీరేష్, గడ్డమీది వీరేష్, చంద్రప్ప, రామాంజనేయులు, గణేష్, కేపిఆర్ యూత్ అధ్యక్షుడు రాజు ముదిరాజ్ అన్ని వార్డుల ముఖ్య నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అనుమానంతో కత్తితో పొడిచి చంపిన భర్త

**టీ మీడియా , జనవరి 19,సిద్దిపేట :**

ఆదర్శ్ నగర్ స్ట్రీట్ నంబర్ 7 లో దారుణం చోటుచేసుకుంది. భార్య శ్రీలతపై అనుమానంతో భర్త ఎల్లయ్య కత్తితో పొడిచి చంపాడు. భార్య వేరొకరితో వివాహేతర సంబంధం పెట్టుకుందని, పిల్లలు కూడా తనకి పుట్టలేదన్న అనుమానంతో ఘాతుకానికి పాల్పడ్డాడు. భార్య శ్రీలత(35) ని కత్తితో పొడిచి చంపిన భర్త ఎల్లయ్య.. అనంతరం కూతురు(15), కొడుకు(12)పై కత్తితో దాడికి యత్నించాడు. తండ్రి దాడిలో తప్పించుకుని పారిపోయిన కుమారుడు. అనంతరం గడ్డి మందు తాగి కత్తితో పొడుచుకుని ఆత్మహత్యకు యత్నించాడు ఎల్లయ్య. కొన్నేళ్లుగా మద్యానికి బానిసై సైకోగా మారిన ఎల్లయ్య.. గత కొన్నేళ్లుగా తరచు బార్యభర్తల మధ్య గొడవలు జరుగుతున్నట్లు సమాచారం.నిన్న రాత్రి ఎలాగైనా భార్య, పిల్లల్ని చంపేయాలని కత్తి, గడ్డి మందు తీసుకుని వచ్చిన ఎల్లయ్య.. కత్తితో దాడి చేసి అప్పటికి చావకపోతే గడ్డి మందు పోసి హత్య చేయాలని ఎల్లయ్య ప్లాన్ చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు ఎల్లయ్యకి ఉరి శిక్ష వేయాలని మృతురాలి కుటుంబ సభ్యుల డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. స్పందించిన స్థానికులు గాయపడిన కూతురి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు. సిద్దిపేట ప్రభుత్వాసుపత్రిలో ఎల్లయ్య చికిత్స పొందుతున్నాడు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు సుప్రీంకోర్టు నోటీసులు



**టీ మీడియా , జనవరి 19, హైదరాబాద్ బ్యూరో :**

సుప్రీంకోర్టు స్పీకర్? గడ్డం ప్రసాద్ కుమార్?కు నోటీసులు జారీ చేసింది. పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో స్పీకర్?పై బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వరరెడ్డి కోర్టు ధిక్కరణ వ్యాజ్యం దాఖలు చేశారు. పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో సుప్రీంకోర్టు తీర్పు అమలు చేయలేదని పిటిషన్? వేశారు. పిటిషన్?పై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు మహేశ్వర్?రెడ్డి పిటిషన్?పై సమాధానం చెప్పాలని స్పీకర్?కు నోటీసులు జారీ చేసింది. మహేశ్వర్?రెడ్డి పిటిషన్?ను కౌశిక్ రెడ్డి, కేటీఆర్ పిటిషన్లతో జత చేసిన సుప్రీంకోర్టు అన్ని పిటిషన్లపై విచారణను వచ్చే నెల 6కు వాయిదా వేసింది.

**ఇదీ అసలు నేపథ్యం**

తమ పార్టీకి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్?రెడ్డి(గద్వాల), అరెకపూడి గాంధీ(శేరిలింగంపల్లి), ఎం.సంజయ్?(జగిత్యాల), గూడెం మహిపాల్?రెడ్డి(పటాన్?చెరు), పోచారం శ్రీనివాస్?రెడ్డి(బాన్సువాడ), కాలె యాదయ్య(చేవెళ్ల), తెల్లం వెంకట్రావు(భద్రాచలం), కడియం శ్రీహరి(స్టేషన్?ఘన్?పూర్?), దానం నాగేందర్?(ఖైరతాబాద్?), ప్రకాశ్?గౌడ్?(రాజేంద్రనగర్?)లు కాంగ్రెస్? పార్టీలో చేరారని, ఫిరాయింపు నిరోధక చట్టం కింద వారిని అనర్హులుగా ప్రకటించాలని స్పీకర్?కు బీఆర్?ఎస్? ఎమ్మెల్యేలు జగదీశ్?రెడ్డి, చింత ప్రభాకర్, డాక్టర్? కల్వకుంట్ల సంజయ్, కేపీ వివేకానంద, పాడి కౌశిక్?రెడ్డి, పల్లా రాజేశ్వర్?రెడ్డి ఫిర్యాదు చేశారు.

**స్పీకర్?కు వివరణ ఇచ్చిన ఎమ్మెల్యేలు**

ఈ ఫిర్యాదులపై స్పీకర్? నిర్ణయం తీసుకోవడంలో జాప్యం చేస్తున్నారంటూ బీఆరచవతీతీచస్? పార్టీ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. విచారించిన సుప్రీంకోర్టు పార్టీ ఫిరాయింపు ఫిర్యాదులపై నిర్ణయం తీసుకోవడానికి స్పీకర్?కు ఒకసారి 3 నెలలు, తర్వాత మరో 4 వారాల సమయాన్ని ఇచ్చింది. ఈ నేపథ్యంలో న్యాయనిపుణులు, అడ్వకేట్? జనరల్?తో చర్చించిన స్పీకర్? గడ్డం ప్రసాద్?కుమార్? ఆ 10 మంది శాసన సభ్యులకు నోటీసులు జారీ చేశారు. ఎనిమిది మంది ఎమ్మెల్యేలు తమ వివరణలను సభాపతి ప్రసాద్? కుమార్?కు సమర్పించారు.

**అభివృద్ధి పనుల్లో భాగంగానే కలిశాం**

తాము బీఆర్?ఎస్? పార్టీ మారలేదని, బీఆర్?ఎస్? ఎమ్మెల్యేలుగానే కొనసాగుతున్నామని వారు తమ వివరణల్లో పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి పనుల్లో భాగంగా ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశామని, ఈ సందర్భంగా సీఎం తమను సత్కరించడమే తప్ప తాము పార్టీ కండువా కప్పుకోలేదని వారు అఫిడవిట్? సైతం దాఖలు చేశారు. మరోవైపు ఫిర్యాదు చేసిన బీఆరచవతీతీచస్? ఎమ్మెల్యేలు కూడా ఆ ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించారంటూ ఆధారాలను సభాపతికి సమర్పించారు.

**మొత్తంగా ఏడుగురు ఎమ్మెల్యేలకు క్లీన్?చిట్**

మొదటగా ఐదుగురు ఎమ్మెల్యేలకు స్పీకర్? గడ్డం ప్రసాద్? క్లీన్?చిట్? ఇచ్చిన విషయం తెలిసిందే. రెండోసారి మరో ఇద్దరికి క్లీన్?చిట్? ఇచ్చిన ఆయన మరో ఎమ్మెల్యేకు సంబంధించి తీర్పు రిజర్వులో ఉంచారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్? అనర్హత పిటిషన్?పై విచారణ పూర్తి చేశారు. దానం నాగేందర్?, కడియం శ్రీహరి అనర్హత పిటిషన్లపై ఇంకా విచారణ పూర్తి కాలేదు. ఎమ్మెల్యేలు దానం నాగేందర్?, కడియం శ్రీహరిలకు చెందిన అనర్హత పిటిషన్లపై విచారణ కొనసాగాల్సి ఉంది.

**అనర్హత పిటిషన్లు కొట్టేసిన స్పీకర్**

నోటీసులు ఇచ్చిన తర్వాత నెలల సమయం తీసుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పీకర్?కు తన సమాధానాన్ని రాతపూర్వకంగా సమాధానం ఇచ్చారు. దీంతో నోటీసులు స్వీకరించిన వారిలో ఖైరతాబాద్? ఎమ్మెల్యే దానం నాగేందర్? ఒక్కరే సమాధానం ఇవ్వనట్లుగా కనిపిస్తోంది. ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణమోహన్?రెడ్డి, గూడెం మహిపాల్?రెడ్డి, టి.ప్రకాశ్?గౌడ్, అరెకపూడి గాంధీలపై దాఖలైన అనర్హత పిటిషన్లను స్పీకర్? కొట్టివేసిన సంగతి తెలిసిందే. ఫిర్యాదులు, రికార్డుల్లో ఉన్న ఆధారాల పరిశీలన, అలాగే సంబంధిత అన్ని పక్షాలకు సహజ న్యాయ సూత్రాలకు అనుగుణంగా పూర్తి వాదనలు వినే అవకాశం కల్పించిన అనంతరం స్పీకర్? తన నిర్ణయాన్ని వెలువరించారు. పదో షెడ్యూల్?లోని పేరా 6 ప్రకారం ట్రైబ్యునల్? ఛైర్మన్?గా వ్యవహరిస్తూ తెలంగాణ శాసనసభ(పార్టీ మార్పు కారణంగా అనర్హత) నియమాలు-1986 ఆధారంగా స్పీకర్? ఈ తీర్పునిచ్చారు.

# ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో మంత్రి వాకిటి శ్రీహరి

**టీ మీడియా, జనవరి 19 ,వనపర్తి జిల్లా ప్రతినిధి:**



వనపర్తి పట్టణంలో జరిగిన మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మంత్రి హాజరయ్యారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు అండతోనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రజా ప్రభుత్వం లో ఎక్కడ చూసినా మహిళల కే అప్పులు ఇస్తున్నారని తెలిపారు. ప్రతీ ఇంట్లో పెద్దరికం చేసేది మహిళలే అని,ఇంటికి ఏమి అవసరాలుఉన్నాయో మహిళలకే తెలుస్తుందన్నారు. అందుకే ప్రభుత్వ పథకాలు ఏవి ఇచ్చినా మహిళల అకౌంట్ లోకే వెళు న్నాయని చెప్పారు. కోటి మంది మహిళలని కోటేశ్వరులని చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మహిళా సంఘం సభ్యుల్లో దురదృష్టవశాత్తు ఎవరైనా మరణిస్తే వారు తీసుకున్న అప్పు మాఫీ చేయడంతో పాటు తిరిగి వారికి 5 లక్షల రూపాయల డబ్బు కూడా ఇస్తున్నామని తెలిపారు.నారాయణపేటలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్ మహిళా స్వయం సహాయక సంఘాలదని గుర్తు చేశారు.మహిళలకు ఫ్రీ బస్సు, ఇందిరమ్మ చీరలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు.గత ప్రభుత్వం ఇచ్చిన చీరలు నాసిరకం చీరలని, అవి చేలల్లో పంటలకు చుట్టూ కట్టడానికి మాత్రమే ఉపయోగపడ్డాయని విమర్శించారు. ఇప్పుడు వనపర్తి లోనే 12,000 ఇందిరమ్మ చీరలు ఇస్తున్నామని తెలిపారు. ఆడబిడ్డలను గౌరవించే సంస్కృతి కాంగ్రెస్ పార్టీదన్నారు.ఈ సందర్బంగా మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. వనపర్తి లో 25 ఎకరాల్లో 200 కోట్ల తో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలియజేశారు. అదేవిధంగా ప్రజా ప్రభుత్వం వచ్చాక విద్యార్థులకు డైట్, కాస్మెటిక్ ఛార్జీలను పెంచామని గుర్తు చేశారు. మొన్న జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక సర్పంచ్ లను గెలిపించిన విధంగానే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూడా వనపర్తి లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని మంత్రి వాకిటి శ్రీహరి కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి తో పాటు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి,వనపర్తి డీసీసీ అధ్యక్షులు శివసేనారెడ్డి, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తదితరులు పాల్గొన్నారు.

## అంబులెన్స్ సేవలు అద్భుతం

**టీ మీడియా, జనవరి 19, చిన్నంబావి :**



చిన్నంబావి మండల కేంద్రంలోని 108/102 అంబులెన్స్, లను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అంబులెన్స్ లోని వివిధ రకాల పరికరాలను మందులను పరిశీలించడం జరిగింది. 108 అంబులెన్స ద్వారా ప్రజలకు అత్యుత్తమ సేవలను అందిస్తున్నామని ప్రమాద బాధితులను ఆపదలో ఉన్న వారిని వెంటనే దగ్గర లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నామని పేర్కొన్నారు. 102 అమ్మఒడి అంబులెన్స్, ను గర్భిణీ స్త్రీల పరీక్షల నిమిత్తం వాడుకోవాలని అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ అయిన తర్వాత తల్లి బిడ్డలను ఇంటిదగ్గర దించడానికి, ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు వ్యాక్సినేషన్ కోసం అమ్మఒడి వాహనాలను వాడుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ సేవలను ప్రజలందరు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ మహబూబ్, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ శ్రీధర్, పైలెట్ రాఘవేంద్ర, పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

**టీ మీడియా, జనవరి 19,మేడ్చల్:**



దుండిగల్ సర్కిల్ పరిధిలో, స్పెషల్ శానిటేషన్ లో భాగంగా గార్బేజ్ వనరబుల్ పాయింట్స్ గుర్తించి వాటిని శుభ్రపరచడం జరిగింది, అదేవిధంగా గండి మైసమ్మ యందు రోడ్ ఫుట్ పాత్ ఆక్రమించి వేస్ట్ టైల్స్, గ్రానైట్ మెటీరియల్ వేసిన వారికి 1000/ జరిమానా విధించడం జరిగింది,ప్రతి ఒక్కరూ స్వచ్ఛత పాటించటం తమ బాధ్యతగా గుర్తించాలని, మీ ఇంటి నుండి వచ్చే చెత్తను తడి చెత్త పొడి చెత్తగా వేరు చేసి మీ ఇంటి వద్దకు వచ్చే స్వచ్ఛ ఆటోలకు అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, సింగల్ యూస్ ప్లాస్టిక్ నిషేధించాలని, బహిరంగ మలమూత్ర విసర్జన చేయకూడదని పబ్లిక్ టాయిలెట్ లను వాడాలని, సూచించినారు, ఈ కార్యక్రమంలో శానిటేషన్ డిప్యూటీ ఇంజనీర్ అన్వేష్ రెడ్డి, శానిటేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ అశోక్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి. సాత్విక్, వార్డ్ జవాన్లు పాల్గొన్నారు

## ప్రజావాణి కార్యక్రమం

**టీ మీడియా, జనవరి 19,మేడ్చల్:**




సోమవారం రోజు దుండిగల్ సర్కిల్ ఆఫీస్ నందు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ప్రజావాణి కార్యక్రమం నందు టౌన్ ప్లానింగ్ డిపార్ట్మెంట్ కు సంబంధించి 12 దరఖాస్తులు, శానిటేషన్ సంబంధించి 1, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఒకటి 1, దరఖాస్తులు వచ్చినవి, డిప్యూటీ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ అసిస్టెంట్ ఇంజనీర్ బి సురేందర్ నాయక్ , టాక్స్ ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి. టౌన్ ప్లానింగ్ . శానిటేషన్ విభాగాల సంబంధించిన సిబ్బంది పాల్గొన్నారు

## దైవచింతనతోనే మానసిక ప్రశాంత

- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**టీ మీడియా, జనవరి 19,మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ దుండిగల్ 296 డివిజన్ శంభీపూర్ లోని శ్రీశ్రీశ్రీ మల్లన్న ఎల్లమ్మ తల్లి వార్ల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆరచవతీతీచస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు . ఈ సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ అంగరంగ వైభవంగా జరుగుతున్న ఎల్లమ్మ మల్లన్న కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, మాజీ ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి తాజా మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, విష్ణు వర్ధన్ రెడ్డి, స్థానిక నాయకులు, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేతలపై కేంద్రానిది రాజకీయ కక్షే

(మొదటిపేజీ తరువాయి..)

కేంద్ర మంత్రిత్వ శాఖ ఈ ప్రతిపాదనను పెండింగ్?లో పెట్టడం సిగ్గుచేటు అని ఎండగట్టారు. ఒకవైపు ' మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్' అని గొప్పలు చెప్పుకుంటున్న కేంద్రం, తెలంగాణ విషయంలో ద్వంద నీతికి, చిత్తశుద్ధిలేమికి అద్దంపడుతుందన్నారు.


**కాంగ్రెస్ పాలనలో సంక్షోభంలో చేనేత రంగం**

రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన వచ్చిన నాటి నుంచి చేనేత రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని కేటీఆర్? ధ్వజమెత్తారు. మళ్లీ ఆత్మహత్యల వార్తలు వినాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆరచవతీతీచస్ ప్రభుత్వం నేతన్నలకు అండగా నిలిచింది. కానీ నేడు పరిస్థితులు మారుతున్నాయి. ఇటువంటి కీలక సమయంలో కేంద్రం జోక్యం చేసుకుని మెగా క్లస్టర్?ను మంజూరు చేయాల్సి ఉండగా, తీవ్రమైన జాప్యం చేయడం నేతన్నల పొట్ట కొట్టడమే అవుతుంది' అని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్నా, కేంద్ర మంత్రివర్గంలో చోటు ఉన్నా, సిరిసిల్ల నేతన్నల గోడును వినిపించడంలో వారు విఫలమయ్యారని కేటీఆర్ ఆరోపించారు. వచ్చే కేంద్ర బడ్జెట్?లోనైనా సిరిసిల్ల ' మెగా పవర్ లూమ్ క్లస్టర్ 'ను అధికారికంగా ప్రకటించి, ఈ పదేళ్ల అన్యాయానికి ముగింపు పలకాలని డిమాండ్ చేశారు.

# దూసుకెళ్తున్న సైబర్ మిత్ర

- వెయ్యి మంది బాధితులకు ఫోన్

**టీ మీడియా , జనవరి 19, హైదరాబాద్ బ్యూరో :**




సైబర్ నేరాల్లో చిక్కుకున్న బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేందుకు హైదరాబాద్ పోలీసులు చేపట్టిన వినూత్న కార్యక్రమం 'సీ-మిత్ర' (సైబర్ మిత్ర) సత్ఫలితాలను ఇస్తోంది. దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో చేపట్టిన ఈ విధానం అమల్లోకి వచ్చిన కేవలం పది రోజుల్లోనే వందల మందికి భరోసానిచ్చింది. ఈ స్వల్ప వ్యవధిలో సీ-మిత్ర బృందం 1000 మంది బాధితులకు స్వయంగా ఫోన్ చేసి వారి సమస్యలను అడిగి తెలుసుకుంది.రోజుకు సగటున 100 ఫోన్ కాల్స్ చేస్తున్నారు. బాధితుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో 200 మందికి పక్కాగా ఫిర్యాదు డ్రాఫ్?లను సిద్ధం చేసి పంపింది. వారి నుంచి సంతకం చేసిన ప్రతులు అందగానే ఎక్కడా జాప్యం లేకుండా 100కి పైగా ఎఫచవతీతీచఆర్?లను నమోదు చేశారు. గంటల తరబడి స్టేషన్లలో పనిలేకుండా, నిమిషాల్లోనే వర్చువల్?గా పోలీసులు స్పందిస్తుండటం, ఎఫచవతీతీచఆర్ కాపీలు నేరుగా మొబైల్?కే వస్తుండటంతో బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**మొబైల్?కు ఎఫఆర్ కాపీ**


సైబర్ నేర బాధితులు 1930 నంబరుకు, జాతీయ పోర్టల్?లో ఫిర్యాదు చేస్తే సరిపోతుంది. ఆ వెంటనే 'సీ-మిత్ర' బృందం రంగంలోకి దిగుతుంది. బాధితులకు ఫోన్ చేసి పూర్తి వివరాలు ఆరా తీసి, ఏఐ టెక్నాలజీతో లీగల్ అంశాలతో కూడిన పక్కా ఫిర్యాదు డ్రాఫ్?ను సిద్ధం చేసి వాట్సాప్ లేదా మెయిల్?కు పంపిస్తారు. బాధితులు ఆ ఫిర్యాదును ప్రింట్ తీసుకొని, సంతకం చేసి బషీర్?బాగ్ సైబర్ క్రైమ్ స్టేషన్?కు కొరియర్ లేదా పోస్ట్ ద్వారా పంపాలి. ఆ కాపీ అందగానే పోలీసులు ఎఫచవతీతీచఆర్ నమోదు చేసి, ఆ వివరాలను బాధితుల మొబైల్?కే మెసేజ్ రూపంలో పంపిస్తున్నారు.సీ-మిత్ర సేవలను వేగంగా బాధితులకు అందించేందుకు 24 మందితో కూడిన ప్రత్యేక బృందాన్ని సైబర్ క్రైం విభాగం ఏర్పాటు చేసింది. రెండు షిఫ్ట్?ల్లో ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ 'వర్చువల్ హెల్ప్?డెస్క్' బాధితులకు అందుబాటులో ఉంటుంది. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని సైబర్ నేర బాధితులకు ఇబ్బందులు కలగకుండా సత్వర న్యాయం అందించాలనే ఉద్దేశంతో వినూత్న కార్యక్రమం సీ-మిత్రను జనవరి 9 వ తేదీన నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ప్రారంభించారు.సాధారణంగా మోసపోయామన్న బాధలో ఉన్నవారు పోలీస్ స్టేషన్?కు రావాలంటేనే భయపడతారు. కానీ, మేమే స్వయంగా ఫోన్ చేసి 'భయపడకండి, మీకు న్యాయం చేయడానికి మేమున్నాం' అని చెప్పగానే వారి గొంతులో కనిపించే ధైర్యం వెలకట్టలేనిది. ఒకప్పుడు స్టేషన్?కు రావాలంటే ఆలోచించే సామాన్యుడికి, పోలీసులకు మధ్య 'సీ-మిత్ర' ఒక బలమైన వారధిలా నిలిచింది. నేను ప్రతి రోజు 20 మంది బాధితులకు ఫోన్ చేస్తా. ఒక సోదరిలా వారి సమస్యను విని, ఇంటి నుంచే ఫిర్యాదు తీసుకుంటున్నప్పుడు బాధితులు చూపిస్తున్న కృతజ్ఞత మా బాధ్యతను మరింత పెంచుతోంది" -దీక్షిత, మహిళా కానిస్టేబుల్

**మంచి స్పందన వస్తోంది**

టెక్నాలజీని, మానవతా దృక్పథాన్ని జోడించి హైదరాబాద్ పోలీస్ సృష్టిస్తున్న ఈ డిజిటల్ విప్లవంలో ప్రజలకు ఇంత వేగంగా సేవలందిస్తున్నందుకు తమకు చాలా గర్వంగా ఉందని మహిళా కానిస్టేబుల్ పృథ్వీక తెలిపారు. గతంలో సైబర్ మోసం జరిగితే ఫిర్యాదు ఎలా రాయాలి? ఏ సెక్షన్లు వర్తిస్తాయి? అని తెలియక బాధితులు సతమతమయ్యేవారని చెప్పారు. కానీ సీ-మిత్రతో ఆ ఇబ్బందులు ఇప్పుడు లేవని పేర్కొన్నారు. బాధితుల నుంచి మంచి స్పందన వస్తోందని, ఫోన్ చేసి వివరాలు అడగానే సానుకూలంగా స్పందించి అన్ని వివరాలు తెలియజేస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో హైదరాబాద్?లో ఒక్క సైబర్ బాధితుడు కూడా లేకుండా చేసి సీ-మిత్ర బంద్ అయ్యే విధంగా తామంతా పనిచేస్తున్నామని తెలిపారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

**టీ మీడియా ,జనవరి 19 ,ఆత్మకూరు :**





మక్తల్ నియోజకవర్గం ఆత్మకూరు, అమరచింత పట్టణాల్లో జరిగిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొన్నారు.మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందించారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఎంత , ఇప్పుడున్న ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ఎంత అనేది తెలుసుకోవాలి. 123 కోట్ల తో కృష్ణా నది పై జూరాల వద్ద ఒక్క సంవత్సరం లోపు బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి తీరుతామన్నారు. మంత్రాలయం వెళ్లేందుకు వీలుగా నాలుగు లేన్ ల రహదారి పూర్తి చేస్తే ఆత్మకూరు లో రేయింబవళ్ళు రవాణా సౌకర్యం కలుగుతుందని తెలిపారు.ఆత్మకూరు లో బీసీ కాలనీలో నీళ్ల ట్యాంక్ 6 నెలల్లో పూర్తిచేస్తామన్నారు. 28 కోట్ల తో 50 పడకల కొత్త ఆసుపత్రి త్వరలో ప్రజలకుఅందుబాటులోకి వస్తుందని చెప్పారు. ఆత్మకూరు, అమరచింత పట్టణాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ లు, కొత్త రేషన్ కార్డు లు ఇచ్చామని తెలిపారు. ప్రతీ పేదవాడికి 6 కిలోల సన్న బియ్యం ఇస్తున్నాము.గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం లో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని ఇప్పుడు మండలానికి 300 ఇందిరమ్మ ఇండ్లు రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతీ పేద వాడికి ఇస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు.వాట్సప్ గ్రూప్ లల్లో అబద్దాలు ప్రచారం చేస్తూ ప్రతిపక్షాలు పబ్బం గడుపుకుంటున్నాయని మంత్రి ఆక్షేపించారు.

నేనెవరో తెలియనప్పుడే నన్ను గెలిపించారని, ఇప్పుడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి మీ ఋణం తీర్చుకునే సమయం వచ్చిందన్నారు.ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా ఆత్మకూరు, అమరచింత రూపు రేఖలు మారుస్తానని మంత్రి హామీ ఇచ్చారు.ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండే తత్వం నాదని తెలిపారు. మహిళల గురించి ఆలోచించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని,కోటి మంది మహిళలని కోటేశ్వరులను చేసే భాధ్యత రేవంత్ ప్రభుత్వానిదని స్పష్టం చేశారు.బ్యాంకులు కూడా మహిళా సంఘాలకే అప్పులు ఇస్తున్నాయని తెలిపారు.పెట్రోల్ బంక్ లు అద్దె బస్సు ల నిర్వహణ లో మహిళా సంఘాలు అద్భుతంగా పనిచేస్తున్నాయని కితాబునిచ్చారు.మీ ఓటు విలువ తెలుసుకోకపోతే మీరు బానిస కిందే లెక్కఅని అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఆత్మకూరు, అమరచింత లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని మంత్రి కోరారు. అమరచింత లో ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా నిర్మించిన అదనపు గదులను మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారు.

## డిజిపి ర్యాంకు అధికారి రాసలీలలు

- వీడియో వైరల్‌తో సీఎం ఆగ్రహం

**టీ మీడియా ,జనవరి 19 ,బెంగళూరు :**



కన్నడ నటి రన్యారావు తండ్రి డిజిపి ర్యాంకు అధికారి రామచంద్రరావు రాసలీలల వీడియో కర్ణాటకలో కలకలం రేపుతోంది. పలువురు మహిళలతో అధికారి రామచంద్రరావు పోలీసు యూనిఫామ్?లోనే అతి సన్నిహితంగా ఉన్నట్టు అందులో ఉంది. కార్యాలయంలో పనిచేస్తున్న ఓ వ్యక్తి ఆ వీడియోను చిత్రీకరించడంతో వ్యవహారం వెలుగులోకి వచ్చింది. విధి నిర్వహణ సమయంలో సీనియర్? అధికారి ఇలా ప్రవర్తించడంతో తీవ్ర విమర్శలు వస్తున్నాయి.

**ఆగ్రహం వ్యక్తం చేసిన సీఎం**

కాగా, ఆ వీడియో చక్కర్లు కొడుతున్న నేపథ్యంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధారామయ్య అధికారులను ఆరా తీశారు. ఈ ఘటనపై దర్యాప్తు చేసి, పూర్తి వివరాలు తెలియజేయాలని సంబంధిత శాఖకు ఆదేశించారు. వీడియో చూసిన అనంతరం సిద్ధారమయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. "ఈ విషయం నాకు ఈరోజు ఉదయమే తెలిసింది. దీనిపై వెంటనే చట్టప్రకారం క్రమశిక్షణ చర్యలకు ఆదేశించా. ఎంత పెద్ద స్థాయి అధికారి అయినా చట్టానికి అతీతులు కాదు." అని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో వైరల్?గా మారిన దృశ్యాలపై దర్యాప్తు కొనసాగుతోందని, అవి నిజమని తేలితే సదరు అధికారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులు వెల్లడించారు. రాసలీలలకు సంబంధించిన ఈ ఘటనపై ఎక్కడా ఫిర్యాదు నమోదు కాలేదని అధికారిక వర్గాలు తెలిపాయి.

## మా భూములను కాపాడండి

- గ్రీవెన్సులో సైనికులు వేడుకోలు

**టి మీడియా, జనవరి 19, విజయనగరంకోట :**



మేము దేశ ప్రజలకు రక్షణగా ఉంటే మా పొలాలను అన్యాక్రాంతం చేయడానికి కొంతమంది చూస్తున్నారని గరివిడి మండలం కొండ లక్ష్మీపురానికి చెందిన సైనికులు పి.కామేశ్వరరావు, శనపతి మురళి ఆవేదన చెంగారు. సోమవారం ప్రజా సమస్య పరిష్కారవేదికలో తమ భూములను కాపాడాలంటూ కలెక్టర్?కు వినతినిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము ఎక్కడో ఉంటూ దేశానికి రక్షణగా ఉంటే తమ పొలాలను తమకు తెలియకుండా అన్యాయంగా లాక్కోవడానికి చూస్తున్నారని అన్నారు. గ్రామంలో పాత రోడ్డు ఓవర్? బ్రిడ్జి కోసం ఇప్పటికే స్థల సేకరణ ప్లాను రూపొందించారని, ఎవరు స్థలాల మీదుగా వెళ్తుందో వారికి నోటీసులు కూడా ఇచ్చారని తెలిపారు. అయితే తాము ఇక్కడ లేమనే ఉద్దేశంతో రాజకీయ నాయకుల ఒత్తిళ్లతో ప్లాన్లు మార్పించి తమ పొలాల మీద నుంచి ఓవర్? బ్రిడ్జి నిర్మించడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. తమ పొలాలను ఆనుకొని రెండు పెద్ద చెరువులు, ఆ రెండు చెరువుల కింద ఉన్న అనేక చిన్న చెరువులు పోతున్నాయని, దీనివలన ఈ చెరువుల కింద ఉన్న 150 ఎకరాల రైతులు అన్యాయం అయ్యే అవకాశం ఉందని తెలిపారు. కావున పాత ప్లాన్?నే అమలు చేయాలని కోరారు.

**పింఛను మొత్తం పెంచండి..**

మంచానికే పరిమితమైన తన కుమార్తెకు పింఛను మొత్తాన్ని పెంచాలని రాజాం మండలం బొడ్డవలస గ్రామానికి చెందిన కొయ్యాన మాధవికలెక్టర్?కు వినతి అందజేసింది. తన కుమార్తె వెంకట్? లక్ష్మి కి ప్రస్తుతం రూ.6వేలు పింఛను వస్తోంద మందులు నిమిత్తం డబ్బులు వేలల్లో ఖర్చు అవుతున్నందున పింఛను పెంచాలని కోరింది.

**స్టోన్ క్రషర్‌ను ఆపాలి**

జామి మండలం మాధవరాయ మెట్ట దగ్గర కపిల్? కాంక్రీట్? స్టోన్? క్రషర్? వలన దుమ్మూ ధూళి వల్ల అనేక మంది కాలనీ వాసులు అనారోగ్యం పాలవుతున్నారని, కావున స్టోన్? క్రషర్?ను నిలిపివేయాలని కాలనీవాసులు కలెక్టర్?కు వినతి అందజేశారు. ఈ క్రషర్? వలన ఆరోగ్యాలు చెడిపోయి కిడ్నీలు పాడై ఇప్పటికే 11 మంది చనిపోయారని అన్నారు. గత కొన్నేళ్లగా పోరాటం చేసినా ఫలితం లేకుండా పోతోందన్నారు. వెంటనే కలెక్టర్? చొరవ చూపి తమను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో కొర్రా రాజు, వి. నాగరాజు, పి బుజ్జి, న్యాయవాది బూసర్ల రమణారావు, మాధవరాయ మెట్ట ప్రజలు పాల్గొన్నారు.

**పెట్రోల్ పోసుకుంటానని వ్యక్తి హల్చల్**

తమ సమస్య పరిష్కారం కాకపోవడంతో ఓ వ్యక్తి పెట్రోల్? పోసుకుంటానంటూ కలెక్టరేట్?లో గ్రీవెన్సు వద్ద హల్?చల్? చేశాడు. బొబ్బిలికి చెందిన బి.వెంకట రమణ అన్నదమ్ముల అస్తి విషయంలో తనను బెదిరిస్తున్నారని, ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కరించడం లేదంటూ ప్రజాసమస్యల పరిష్కార వేదిక వద్ద సోమవారం పెట్రోల్? బాటిల్? పట్టుకొని వచ్చి హడావుడి చేశాడు. అక్కడే ఉన్న పోలీసులు అతడ్ని నిలువరించారు.. తహశీల్దార్?, ఎంపిడిఒ, ఎస్?పి కార్యాలయంలో ఎన్నిసార్లు వినతులు ఇచ్చినా సమస్య పరిష్కారం కావడం లేదని బాధితుడు ఆవేదన చెందాడు. డిఆర్?ఒ మురళి స్పందించి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు

**దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయాలి**

పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం పిన్నెల్లి గ్రామంలో ఈనెల 10న దళిత సామాజిక వర్గానికి చెందిన మందా సాల్మన్?పై రాజకీయ కక్షతో దాడి చేసిన వ్యక్తులపై ఎస్సీ,ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయాలని కలెక్టర్?కు భుంగ భానుమూర్తి వినతి అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్? పట్టా ఆదిలక్ష్మి, దారాన వెంకటేష్?, వేమల వంశీ, డోల కోటేశ్వరరావు, పట్టా కనకరాజు తదితరులు పాల్గొన్నారు.